1

# ఆకారాలు - ఆకృతులు



షాలిని, రజని లకు బొమ్మలు గీయడమంటే ఇష్టం. వాళ్ల టీచర్ ఒక రోజు కుర్చీ బొమ్మను ఇంటి దగ్గర గీసి తీసుకురమ్మని అందరికీ తరగతిలో చెప్పింది.


మరుసటి రోజు షాలిని రెండు బొమ్మలను గీసి తెచ్చింది.

వాటిలో ఒక బొమ్మను రజని చూసి "ఇది కుర్చీ బొమ్మకాదు కదా?" అంది.

"అది కుర్చీ బొమ్మయే...!" అని షాలిని అంది


"మీరేం మాట్లాడు కుంటున్నారు?" అని టీచర్ వారిని అడిగింది.

రజని ఆ బొమ్మను టీచరుకు చూపింది.




*నిజంగానే షాలిని కుర్చీ బొమ్మే గీసిందా...? మీరేం అనుకొంటున్నారు?* అది చూసిన టీచర్ "అది కుర్చీ బొమ్మే... పై నుండి చూసినపుడు కుర్చీ అలా కనిపిస్తుంది" అంది.

పూజ, రీనా కుర్చీ బొమ్మలను ఈ విధంగా గీసారు.

ముందు నుండి



ప్రక్క నుండి




మీరెపుడైనా కుర్చీని ప్రక్కలనుండి, పైనుండి, ముందునుండి చూసారా?

అన్ని వైపుల నుండి చూసినపుడు కుర్చీ ఒకే విధంగా కన్పిస్తుందా? వేరు వేరుగా కన్పిస్తుందా?

©SCERT not to be republished

1. **కింద ఉన్న ఇంటి బొమ్మలు చూడండి. వీటిలో ఏది పై నుండి, ఏది ముందు నుండి, ఏది ప్రక్క నుండి చూసి గీయబడిందో గుర్తించండి. గడిలో రాయండి.**







2. **కింది వస్తువులను గుర్తించండి.**

(i) కింద గీసిన వస్తువుల బొమ్మలు చూడండి. వీటిని ఒక వైపు నుండి చూసినపుడు ఇలా కన్పిస్తాయి. వీటిని గుర్తించి గడిలో రాయండి.











© SCERT not to be republished

( ii ) కింద గీసిన వస్తువుల బొమ్మలు చూడండి. వీటిని పై నుండి చూసినపుడు ఇలా కన్పిస్తాయి. వీటిని గుర్తించండి. పేర్లను ఖాళీగడిలో రాయండి.






© SCERT not to be republished

( iii ) ఒక టేబులును పై నుండి, ప్రక్క నుండి చూసినపుడు ఎలా కన్పిస్తుందో ఊహించండి. సరైన బొమ్మను ఖాళీగళ్లలో గీయండి.

| | |
|---|---|
| | |
| పై నుండి చూసినపుడు | ప్రక్క నుండి చూసినపుడు |

## కృత్యం-1

(i) బొమ్మను గీద్దాం.

ఒక అగ్గి పెట్టె తీసుకోండి. దానిని కాగితం పై ఉంచి కింద చూపిన విధంగా అంచులవెంబడి గీయండి. ఏర్పడిన ఆకారాలను పరిశీలించండి.











©SCERT not to be republished

(ii) చేతి గాజును తీసుకోండి, దాని అంచువెంబడి గీయండి. ఏర్పడిన ఆకారాన్ని పరిశీలించండి.

( iii ) కింద పట్టికలో కొన్ని వస్తువులు ఈయబడినాయి. వాటిని కాగితంపై ఉంచి దాని అంచువెంబడి బొమ్మను గీయగా, ఏర్పడిన ఆకారాన్ని గుర్తించి పట్టికలో గీయండి.

| వస్తువు | బొమ్మ యొక్క ఆకారం |
|---|---|
|  | |
|  | |
|  | |



© SCERT not to be republished

**3. వస్తువులలోని ఆకారాలను చూద్దాం.**


ఒక అగ్గి పెట్టెను తీసుకోండి. దానిని కింద చూపిన విధంగా పై భాగాన్ని తెరవండి. ఎలా కనిపిస్తుందో చూడండి.



( i ) కింది వస్తువులను చూడండి. వాటిని తెరిచినపుడు అవి ఎలా కన్పిస్తాయి? సరైన దానిని గుర్తించండి. ఖాళీగడిలో (✓) చేయండి.

| | | |
|---|---|---|
|  పుస్తకం |  ☐ |  ☐ |
|  అగ్గి పెట్టె అర |  ☐ |  ☐ |

( ii ) ఒక టూత్‌పేస్టు బాక్సు, సబ్బు కవరు, చాక్‌పీస్ డబ్బా మరియు ఒక బిస్కెట్ పాకెట్ కవరులను సేకరించండి. వాటిని తెరిచినపుడు ఎలా కనిపిస్తాయో గుర్తించండి. వాటి ఆకారాలను గీయండి.



**4. ముగ్గులలోని ఆకారాలను గమనిద్దాం.**

సీత, గీతలకు ముగ్గులు వేయడమంటే ఎంతో ఇష్టం. పండగ రోజు వారు ముగ్గులు వేస్తున్నారు. వారు వేసిన ముగ్గును గమనిద్దాం...




 ఈ ఆకారాలను పై ముగ్గులో గుర్తించండి.

© SCERT not to be republished

(i) ఆకారాన్ని గుర్తించి రంగులు వేయండి.

నలుపు, ఆకుపచ్చ, ఎరుపు, పసుపుపచ్చ, నీలి


కింది బొమ్మలో పై ఆకారాలను గుర్తించండి, ఆ ఆకారంలో చూపిన రంగులను గుర్తించిన ఆకారాలలో వేయండి.




© SCERT not to be republished

**5. పుల్లలతో ఆడుకుందాం**


సురేష్ అగ్గి పుల్లలతో కింది ఆకారాలను ఏర్పరచాడు.



4 పుల్లలతో



6 పుల్లలతో



3 పుల్లలతో

( i ) అగ్గిపుల్లలతో ఆకారాలు ఏర్పరచండి.

(అ) 8 పుల్లలతో □ ను ఏర్పరచండి.

(ఆ) 8 పుల్లలతో ▭ ను ఏర్పరచండి.

(ఇ) 5 పుల్లలతో △ ను ఏర్పరచండి.

(ఈ) 12 పుల్లలతో ▭ ను ఏర్పరచండి.

(ఉ) 12 పుల్లలతో △ ను ఏర్పరచండి.

(ఊ) 12 పుల్లలతో □ ను ఏర్పరచండి.

© SCERT not to be republished


( ii ) (అ) 8 పుల్లలతో ఎన్ని రకాల ఆకారాలను ఏర్పరచగలవు?

(ఆ) 5 పుల్లలతో ఎన్ని రకాల ఆకారాలను ఏర్పరచగలవు?


(ఇ) 12 పుల్లలతో ఎన్ని రకాల ఆకారాలను ఏర్పరచగలవు?

(ఈ) 6 పుల్లలతో ఎన్ని రకాల ఆకారాలను ఏర్పరచగలవు?


6. వేర్వేరు ఇండ్లలో గల మూడు రకాల బిళ్లపెంకులను పరచిన నేలలను చూడండి. అందులో గల బిళ్ల పెంకుల ఆకారాన్ని గుర్తించండి. ఆ ఆకారాన్ని కింది ఖాళీలో గీయండి.



ఈ నేల ____________ ఆకారం గల బిళ్లపెంకుతో ఏర్పడింది



ఈ నేల ____________ ఆకారం గల బిళ్లపెంకుతో ఏర్పడింది



ఈ నేల ____________ ఆకారం గల బిళ్లపెంకుతో ఏర్పడింది

© SCERT not to be republished

## కృత్యం-2

పూజ తన తమ్మునితో కలిసి ఒక కాగితం పై అగ్గిపెట్టెలను వరుసలలో పేర్చుతున్నారు.




వీరు వాటిని ఎలాంటి సందులు లేకుండా వరుసలలో పేర్చగలరా?

అలాగే కొన్ని చేతి గాజులు తీసుకొని కూడా వరుసలలో పేర్చుతున్నారు.


వీటిని కూడా వారు సందులు లేకుండా వరుసలలో పేర్చగలరా?

## కృత్యం-3

ఒక కాగితం తీసుకోండి. దానిని కింద చూసిన విధంగా మడవండి, పడవను తయారుచేయండి.




ఇంకొక కాగితాన్ని తీసుకోండి, పై బొమ్మలను చూడకుండా పడవను తయారు చేయండి. అలాగే మరొక కాగితంతో రాకెటును తయారు చేయండి.




© SCERT not to be republished


## ఇవి చేద్దాం...


1. కింద వివిధ రంగులతో ఆకారాలు ఇవ్వబడినాయి. ప్రక్కనున్న బొమ్మలో ఆ ఆకారాలను గుర్తించి అవే రంగులతో నింపండి.

(అ) 

(ఆ) 

(ఇ) 

(ఈ) 



2. నెమలి బొమ్మను చూడండి. కింది వాటికి జవాబు రాయండి.


(అ) ▭ లు ఎన్ని ఉన్నాయి? ______________

(ఆ) ◯ లు ఎన్ని ఉన్నాయి? ______________


(ఇ) △ లు ఎన్ని ఉన్నాయి? ______________

(ఉ) □ లు ఎన్ని ఉన్నాయి? ______________

3. కింద ఇచ్చిన ప్రతి ఆకారంలో ▭ లు ఎన్ని ఉన్నాయి? వాటిని లెక్కించి ఖాళీలో రాయండి.




______________




______________

4.. కింద ఇచ్చిన ప్రతి ఆకారంలో △ లు ఎన్ని ఉన్నాయి? వాటిని లెక్కించి ఖాళీలో రాయండి.



______________




______________

5. లెక్కించండి, రాయండి.

(అ) ▭ లు ______________ ఉన్నాయి.

(ఆ) △ లు ______________ ఉన్నాయి.

(ఇ) □ లు ______________ ఉన్నాయి.



© SCERT not to be republished